# Telephone Conversation between PM and the President of the Republic of France

March 31, 2020

# ప్రధానమంత్రి మరియు రిపబ్లిక్ ఆఫ్ ఫ్రాన్స్ అధ్యక్షుడి మధ్య టెలిఫోన్ సంభాషణ

మార్చి 31, 2020

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి ఈ రోజు రిపబ్లిక్ ఆఫ్ ఫ్రాన్స్ అధ్యక్షుడు హిజ్ ఎక్సలెన్సీ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో టెలిఫోన్ లో సంభాషణ చేశారు.

కొనసాగుతున్న COVID-19 మహమ్మారి వలన ప్రాణాలు కోల్పోయిన వారి కొరకు హిజ్ ఎక్సలెన్సీ అధ్యక్షుడు మాక్రాన్ కి ప్రధానమంత్రి సంతాపం తెలిపారు. నాయకులు జాతీయ మరియు అంతర్జాతీయ సంక్షోభపు అంశాలపై చర్చించారు మరియు ప్రస్తుత పరిస్థితిలో ప్రపంచ సహకారం, సంఘీభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వైరస్ వ్యాప్తిని నివారించడానికి మరియు చికిత్స, టీకాల పరిశోధనపై ఇరు దేశాల నిపుణుల బృందాలు చురుకుగా సమాచారాన్ని పంచుకుంటాయని వారు అంగీకరించారు.

COVID-19 సంక్షోభం, ఆధునిక చరిత్రలో ఒక మలుపు అని మరియు కొత్త మానవ-కేంద్రీకృత ప్రపంచీకరణ అమలుపరచటకై ప్రపంచానికి ఒక అవకాశాన్ని అందిస్తుంది అనే ప్రధానమంత్రి భావనతో ఫ్రెంచ్ అధ్యక్షుడు బలంగా అంగీకరించారు.

మొత్తం మానవాళిని ప్రభావితం చేసే వాతావరణ మార్పు వంటి ఇతర ప్రపంచ సమస్యలను మరవకుండా ఉండవలసిన ప్రాముఖ్యతను నాయకులు ఎత్తి చూపించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో ఆఫ్రికాతో సహా తక్కువ అభివృద్ధి చెందిన దేశాల అవసరాలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉందని వారు నొక్కి చెప్పారు.

మహమ్మారి వలన వారి ఇళ్లకు పరిమితమయినవారికి, యోగాభ్యాసం మానసిక మరియు శారీరక శ్రేయస్సును సునిశ్చితం చేసే అనుకూలమైన మార్గాలను అందిస్తుందనే ప్రధానమంత్రి సూచనను హిజ్ ఎక్సలెన్సీ అధ్యక్షుడు మాక్రాన్ హృదయపూర్వకంగా స్వాగతించారు. ప్రస్తుత ఆరోగ్య సంక్షోభ సమయంలో ఫ్రాన్స్‌లో యోగా కొత్త అభ్యాసకులను గెలుచుకున్నట్లు ఆయన ధృవీకరించారు.

ప్రస్తుత క్లిష్ట సమయాల్లో మానవ-కేంద్రీకృత సంఘీభావం పెరగడానికి భారతదేశం-ఫ్రాన్స్ భాగస్వామ్యం దోహదపడుతుందని ఇరువురు నాయకులు అంగీకరించారు.

**క్రొత్త ఢిల్లీ**
**మార్చి 31, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.